03ATP27.qxd:03ATP27.qxd 11/07/26 11:11 PM Page 1

మత ఘర్షణలకు వైసిపి పన్నాగం

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనవసర విమర్శలు చేస్తే మూల్యం తప్పదు

జనసేన జిల్లా అధ్యక్షులు, అనంద చైర్మన్ టిపి వరుణ్

అనంతపురం వైద్యం జూలై 10 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సువర్ణపాలన అందిస్తున్నంతకాలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ భవిష్యత్తు లేదని నిర్ణయించుకున్న వైసిపి జగన్మోహన్ రెడ్డి ఎలాగైనా రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారు. అందులో భాగంగా శాంతి కామరులైన క్రైస్తవులను రెచ్చగొట్టే కుట్ర వైసిపి పన్నుతోందని ఉమ్మడి ఆనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అనంద చైర్మన్ టీపీ వరుణ్ మండిపడ్డారు. ఎలూరులో దళిత క్రైస్తవ శంఖారావం పేరుతో జడ ప్రావేజ్ సభ ఏర్పాటు చేశారు. ఈ సభను అందరూ జాగ్రత్తగా పరిశీలన చేస్తే.. ప్రధాన వక్తలు ఎవరూ కూడా దళితుల గురించానీ, క్రైస్తవుల గురించానీ, దళిత క్రైస్తవుల గురించానీ.. వారి సంక్షేమం గురించి గానీ మాట్లాడారా? అందరూ పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేయడమే అజెండాగా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మీద అత్యంతకరకర భాషలో మాట్లాడారు. దీన్ని బట్టి పవన్ కళ్యాణ్ ని లక్ష్యంగా చేసుకొని కొన్ని శక్తులు పని చేస్తున్నాయి. ఎందుకు అంటే దేశంపట్ల బాధ్యతతో, దేశ సమైక్యత సమగ్రతల గురించి బలంగా మాట్లాడుతున్న నాయకుడు పవన్ కళ్యాణ్. సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని బలంగా చెబుతున్న నాయకుడు పవన్ కళ్యాణ్. సనాతన ధర్మం అంటే గిట్టని వర్గక్తులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఘర్షణలు సృష్టించే పనిలో ఉన్నారన్నారు. రాజమండ్రి, క్రాపడి.. ప్రకాష్ రాజ్ ముగ్గురితో తాడేపల్లి ప్యాలెస్ కు ఉన్న కాస్త్ర బంధం ఏమిటో నిగ్గు తెలుస్తానన్నారు. ఒక చెట్టు కింద ప్లీడర్ కి పాఠక కోళ్లు పక్కర్ల నుంచి వచ్చాయా సమాధానం చెప్పాలన్నారు. కర్ణాటకలో మత ఘర్షణలు రేపే ప్రయత్నంలో ధర్మస్థలి లో బొక్క బోర్లా పడ్డ ప్రకాష్ రాజ్ కన్నుపడ్డ ఆంధ్ర ప్రదేశ్ లో మత ఘర్షణలు రేపే పీనాసికి ఒడిగట్టాడని దుయ్యబట్టారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ పై అనవసర విమర్శలు చేసినా.. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగిందనా.. మత ఘర్షణలు సృష్టించే ప్రయత్నం చేసిన వైసిపికు భారీ మూల్యం తప్పదని టిపి వరుణ్ హెచ్చరించారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ప్రత్యేక విధ్యుత్ అదాలత్‌లో రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి

విధ్యుత్ అదాలత్ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి

పామిడి, జూలై 10 ప్రభాతవార్త

వినియోగదారుల సమస్యల పరిష్కారమే విధ్యుత్ అదాలత్ లక్ష్యం అని ప్రత్యేక విధ్యుత్ అదాలత్ స్పెషాలిస్ట్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి పేర్కొన్నారు. విధ్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో వట్టణంలోని ఆస్సిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో నందు శుక్రవారం ప్రత్యేక విధ్యుత్ అదాలత్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విధ్యుత్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం వినియోగదారుల నుండి వినతులను స్వీకరించిన రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి నాటి సరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. తాకార్యక్రమంలో ప్రత్యేక విధ్యుత్ అదాలత్ అర్జిత సభ్యులు మధుసూదన్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, ఏతి మధుసూదన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవకుడా అందుకో జోహార్లు

మొదటిపేజీ తరువాయి...

ఘనంగా నివాళులర్పించారు. పుట్టపర్తి మండలం సెదబల్లి వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన, ప్రత్యేక హాహనంలో స్వగ్రామానికి తరలిస్తున్న రవీంద్రారెడ్డి పార్థివదేహాంపై పువ్వులుచ్చం ఉంచి, పూలమాల వేసి నివాళులర్పించారు. రవీంద్రరెడ్డి జమ్మూ కాశ్మీర్ కుల్ గామ్ జిల్లా శ్రీనగర్ ప్రాంతంలో సిఆర్ఎఫ్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ మృత చెందారు. దీంతో ఆయన సొంత దేహస్థి ఆక్రద నుంచి విమానం ద్వారా బెంగళూరు తరలింపు ఆక్రద నుంచి పుట్టపర్తికి అనంతరం సన్నాహమైన గౌరంబ్లు మండలం దిగువ గంగంపల్లికి 12 మంది సిఆర్ పిఎఫ్ సైనికులు ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు.ఈ సందర్భంగా అక్కడ "అమర్ హై... అమర్ హై... సీఆర్పీఎఫ్ ఎస్సై రవీంద్రారెడ్డి" అంటూ నినాదాలు మారుమోగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి వల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణకోసం ప్రాణాణ్యాగంచేసిన రవీంద్రారెడ్డి మృతి అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన త్యాగంచేశానికి చిరస్మరణీయమని కొనియాడారు. రవీంద్రారెడ్డి కుటుంబానికి ఐది తీరని లోటని పేర్కొంటూ, దేశ ప్రజలంతా పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటాయని ధైరోసా ఇచ్చారు. వీర జవాన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పుట్టపర్తి నుంచి ప్రత్యేక వాహనం పెదబల్లి చేరుకోగానే గౌరంబ్లు ఎన్ఎం రామచంద్ర తన సిబ్బందితో స్వాగం పలుకుతూ స్వగ్రామం వరకు వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జనార్దన్ రెడ్డి,నాగభూషణ్ రెడ్డి, శంకర్ రెడ్డి లతో పాటు మండల టీడీపీ కన్వీనర్ సాగర్, సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ క్రీతామ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, టీడీపీ నాయకులు నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎలసినో ప్రభావానికి ముందస్తు సన్నద్ధత అవసరం

మొదటిపేజీ తరువాయి... సూచించారు. వరిశోధనా సంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రైతుల సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో రూపొందించిన సిఫారుసులను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో వాతావరణ పంటల బీమాను, పీ . ఏం. వనబలమేనాను పగర్చుదీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ప్రత్యక్ష సమాధానంగా ఆయన చెప్పారు. ఎలినినో ప్రభావం సమయంలో రైతుల ఖర్చులకు దృష్టిలోఉంచికొన వళ్లగాసంపంపిణీ, జొన్న, సజ్జ, కంది లాంటి సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుంటామని చెప్పారు.రైతులో ఆసగారన పెంచేందుకు శాస్త్రవేత్తలు, భాగస్వామ్య సంస్థలతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించవలసున్నట్లు వెల్లడించారు. రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం పంట్ల తోటల శాస్త్రవేత్త తిరువతిరెడ్డి మాట్లాడుతూ వ్యారన్‌లోని మత్స్యకారులకు ఎలినినో కుసేరు పెట్టారని, నైరుతి ఈశాన్య రుతు పవనాలకు కూడా ఎలినినో ఆర్థం కులు సృష్టించేఅవకాశం ఉందని చెప్పారు. పంట్ల తోటల రైతులు ముందస్తు చర్యలు తీసుకుంటే ఎలినో ప్రభావం ఏర్పడిన పెద్ద నష్టం వాటిల్లదని అని చెప్పారు. ప్రభావంనదస్సులో ఐ.సి.ఏ.ఆర్. మాజీ డైరెక్టర్ డా.బండి వెంక టేశ్వర్లు , బెంగళూరు ఐ.ఐ.ఎస్.సి రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఎస్.హెచ్. రవీంద్రనాథ్ , ఎస్పీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము మాజీడీన్ డా.టి. యలమందారెడ్డి , జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సాలే రెడ్డి, శాస్త్రవేత్తలు డా.టి.ఎస్.నుక్క (ఐఏఎస్సీ), డా. ఎం. విజయ్ శంకర్ బాబు, డా. జి. నారాయణస్వామి, డా. సి. రాధాకుమారి (ఎఆర్ఎస్, రేకులకుంట), రెస్ట్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ భానుజా, డా. చంద్రాయుడు (కేవీకే, కళ్యాణదుర్గం), డా. హెచ్.ఎస్. నాయక్ (ఎల్ఆర్ఎస్, సిద్ధరాంపురం), నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఆనూరాజ్, జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, ఏపీఎంఎంపీ, రైతు సాధికార సంస్థ, దబ్బాఫ్లామెంగో, ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ సెక్యూరిటీ, సీ ట్రీస్, సీఐఐ, రెస్ట్, జన జాగృతి, తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు !

జోహార్లు అంటూ నివాదాలు చేస్తున్న నాయకులు

అనంతపురం, జూలై 10 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పరిధిలో కక్కలపల్లి గ్రామం కామ్రేడ్ రవూఫ్ కాలనీలో శుక్రవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ అరుణోదయ సంస్కృత సమాఖ్య రాష్ట్ర నాయకులు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ నాగన్న తనెల మూడో తారీఖున ఖమ్మంలో అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, అరుణోదయ కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు, ప్రజా కలల వర్ధిల్లి, ఫాసిస్టు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుదాం. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వర్ధిల్లాలి, ఆమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. అరుణోదయ జిల్లా నాయకులు ముత్తాలు, రాజేష్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బి.నుకేష్ మాట్లాడుతూ.. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ గత 50 సంవత్సరాలుగా అరుణోదయ సాంస్కృతిక ఉద్యమం, విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ పీడిత ప్రజల గొంతుకై ప్రజల వనాని పాటల రూపంలో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందు వరుసలో ఉండివారన్నారు. ఆయన ఎమర్జెన్సీ కాలంలో కూడా పాట్లోలో వని చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం అరుణోదయ సాంస్కృతిక రంగానికి, విప్లవ ఉద్యమానికి తీవ్ర నష్టం ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకెళ్లడం ద్వారానే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమ్ అవుతామని తెలియజేశారు. ఎఐఫీటియు నగర ఆధ్యక్షులు దాదీజ్, ఎఐఫీటియు నగర ఉపాధ్యక్షులు నాగారాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతి సమాఖ్య కమిటీ సభ్యులు ఆనంద్, వన్నూర్ గౌతమి తుమాదేవి జయమ్మ ఎఫ్టియు కమిటీ సభ్యులు తుళ్లపల్లయ్య, నరసప్ప, కదిరప్ప రామంజి రామచంద్ర దాదుబీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

అడిగిన వారందరికీ ఉపాధిని కల్పించండి - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జూలై 10 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

మండల వ్యాప్తం గా కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ ఎంప్లాయి మెంట్ అండ్ లైవ్‌లీ హుడ్ మిషన్ (వికసిత్ భారత్ జి రాంజీ పథకం) నమర్పడం తగా అమలు చేయాలని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన కుటుంబాలకు ఏటా కల్పించే వంద రోజుల నుంచి 125 రోజులకు పని దినాలను పెంచనున్నారన్నారు. ఇప్పటికే జలధార కార్యక్రమం 100 శాతం గ్రౌండ్ లెవెల్ అయిందన్నారు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపిఓ భాగ్యలక్ష్మి, టిసీ దామోదర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జడ్పీసిఇఓను కలిసిన డీడీఓ శకుంతల

అనంతపురం సిటి, జూలై 10 ప్రభాతవార్త

జడ్పి సిఇఓకు పుష్పగుచ్చం అందిస్తున్న డిడిఓ శకుంతల

అనంతపురం డివిజన్ డిడిఓగా శకుంతల శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సత్య సాయి జిల్లా కదిరి ఏపిడిగా పని చేస్తున్న శకుంతల అనంతపురం డివిజన్ డిడిఓగా బదిలీ అయ్యారు. తన కార్యాలయంలో డిడిఓగా బాధ్యతలు చేపట్టిన శకుంతల అనంతరం జడ్పి సిఇఓ విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా గా కలిశారు. ఈ సందర్భంగా జడ్పి సీఈఓ విజయలక్ష్మికి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా జడ్పి సీఇఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని డిడిఓ శకుంతలకు సూచించారు. అదే విధంగా డిడిఓ శకుంతలను పలువురు అధికారులు, కార్యాలయసిబ్బంది స్వాగతం పలికారు.

భాష్యం విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎన్నికలు

అనంతపురం న్యూటౌన్, జూలై 10 ప్రభాతవార్త


ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులు

అనంతపురం నగరం వైసీఎస్ బోర్డ్ కాలేజీలో గల భాష్యం పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల తరహాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిస్పిన్ లీ బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సమాజానికి సేవే చేయాలని ఆయన మాట్లాడుతూ.. భారత దేశంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను, మ్యాసిఫెస్టో అంటే ఏమిటి రాజకీయాల్లో యువత యొక్క ప్రాముఖ్యత, రాజకీయాల్లో యువత రావాల్సిన అవసరం ఉందని కొనియాడారు. చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సమాజం పట్ల దేశం పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలని దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జెడ్ఎస్ రవివర్మ మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థల్లో పిల్లలకు ఆన్ని రంగాలలో ప్రావీణ్యం పొందడానికి తర్ఫీదు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జెడిఓ రవివర్మ (ప్రిన్సిపల్ బాలకృష్ణ , హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జిల్లా డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ సెక్రటరి కొరకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జూలై 10 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ జిల్లాపరిషత్, మున్సిపల్ పాఠశాలలో పనిచేయుచున్న పాఠశాల సహాయకులు (ఫిజికల్ డైరెక్టర్లు), మీయిలు 2026-27నకు సంబంధించి అండర్-14, అండర్-17, అండర్-19, సంభందించిన జిల్లా డిస్ట్రిక్ట్ స్కూల్‌గేమ్స్ సెక్రటరీకొరకు దరఖాస్తులుకోరుచున్నట్లు జిల్లా విద్యాశాఖ ఇన్చార్జి బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు దారులకు తప్పనిసరిగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వుండాలి, పాఠశాల సహాయకులు (ఫిజికల్ డైరెక్టర్లు) పియిటీలు ఆర్ లైన్‌లో ఈ నెల 13లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యాలయంలో 14తేదీలో సమర్పించాలని ఇతర వివరాల కొరకు దీఈవో ఛాట్‌లో చూడవచ్చని తెలియజేశారు.

విశేష అలంకరణలో శివపార్వతులు

తాడిపత్రిఅర్బన్, జూలై 10 ప్రభాతవార్త

పార్వతీదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం.బుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి పట్టణ సమీపంలోగల పెన్నానది తీరాన వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలోని శివపార్వతులు శుక్రవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అర్చకులు ఎం.యోగా నంద కుమార్ శర్మ, రామకృష్ణ శర్మలు బుగ్గరామలింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూల మాలలతో ప్రత్యేక పూజ లు జరిపారు. అదేవిధంగా పార్వతీదేవి అమ్మవారిని అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మ, సనదేవశర్మ, శంకర్‌శర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపత్తన భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ ఛైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని దొంగలించిన వ్యక్తి అరెస్ట్

పట్టుబడిన దొంగను చూపుతున్న పోలీసులు

తనకల్లు, జూలై 10 ప్రభాతవార్త

తనకల్లు మండలం పి.రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన డి.గంగాధర్ అనే వ్యక్తికి చెందిన ద్విచక్రవాహనాన్ని దొంగలించిన నిందితుడు కంచర్ల వెంకటరావును శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎసిఐ నిజీకుమార్ తెలిపారు. ఎసిఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కొక్కంటి క్రాస్ వద్ద ఉన్న ఐండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో పార్క్డ్ చేసి ఉన్న హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించడం జరిగిందన్నారు. బాధితుడు గంగాధర్ ఫిర్యాదు మేరకు ఆర్టీజీఎస్ 360 హెల్పర్లోట్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఆఅధ్యాసనికి ఆర్టీజీఎస్ 360 సాంకేతిక వ్యవస్థను సమర్థవంతం గా వినియోగించి దొంగిలించిన ద్విచక్ర వాహనాన్ని కొన్ని గంటల్లోనే స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎసిఐ తెలిపారు.

సర్ ప్రక్రియపై పార్టీ నాయకులతో సమావేశం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, జూలై 10 ప్రభాతవార్త

ఓటు హక్కు నమోదు సవరణలు మరియు కొత్త ఓటర్ల నమోదు సర్ ప్రక్రియపై బిఎల్ఓ, వివిధ పార్టీ నాయకులతో తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ సింధూర అధ్యర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం ఆర్హత లేని నమోదులు, నకిలీ ఎంట్రీలు చట్ట బద్ధ పత్రాలు లేకుండా నివసిస్తున్న వారి పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా గుర్తించడం ద్వారా ఎన్నికల వ్యవస్థను కాపాడివారమవుతాయ నార్లు. ముసాయిదా ఓటర్ల జాబితాను వరిశీలించి చనిపోయిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు మారిన వేర్లను తొలగించడం కానుక ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి భారత పౌరుడి పేరు జాబితాలో ఉండేలా పార్టీ నాయకులు అప్రమత్తంగా పనిచేయాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యశ్రీ తహశీల్దార్ రాము. బిఎల్ఓలు టిడిపి మండల కన్వీనర్ దొడ్డే, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, దొడ్డే హనుమయ్య, వైకాపా మండల కన్వీనర్ శంకర్, వైకాపా బూత్ ఇన్‌చార్జ్ మల్లి, తదితరులు పాల్గొన్నారు.

మొదటి విడత ఐ.టి.ఐ కౌన్సెలింగ్ షెడ్యూల్

అనంతపురం న్యూటౌన్, జూలై 10 ప్రభాతవార్త

ఉపాధి కల్పన, శిక్షణ శాఖ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ.లలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ కార్యక్రమం 13-07-2026 నుండి 15-07-2026వరకు ప్రభుత్వ ఐ.టి.ఐ. (బాలురు)లో నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ బిటిఐ జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ తెలియజేశారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు క్రింద ఇచ్చిన మెరిట్ ప్రకారం ఒరిజినల్ ధృవపత్రాలు, ఒక సెట్ జిరాక్స్‌తో తప్పనిసరి గా హాజరు కావాలని తెలియజేశారు. ఈ నెల 13న ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1గంట వరకు 14 రాష్ట్రాంక నుండి 306 రాష్ట్రాంక వరకు జిఐఎ 10 నుంచి 6.7 వరకు మొత్తం 306 మంది విద్యార్థులకు, మధ్యాహ్నం 1:30 నుండి సాయంత్రం 5:00గంటల వరకు 306 రాష్ట్రాంక నుండి 652వ రాష్ట్రాంక వరకు జిఐఎ 6.6 నుండి 5.3 వరకు మొత్తం 346 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంద నార్లు. ఆదే విధంగా ఈ నెల 15న ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1గంట వరకు 1217వ రాష్ట్రాంక నుండి 1501 రాష్ట్రాంక వరకు జిఐఎ 3.8 నుండి 01 వరకు మొత్తం 285మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తం విద్యార్థులు 1501 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్‌కు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన రోజే, సమయానికి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, నిర్ణీత సమయానికి హాజరు కాని అభ్యర్థుల పేర్లను సెలెక్ట్ కమిటీ నిర్ణయించి నిర్ణయమే తుది నిర్ణయంగా పరిగణించబడుతుందని తెలియ జేశారు.

ఈనెల 14లోగా ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

-బిఎల్ఓ, బిఎల్‌పిలకు సూచించిన తహశీల్దార్ బాలమ్మ

మాట్లాడుతున్న తహశీల్దార్ బాలమ్మ

పుట్టపర్తి, జూలై 10 ప్రభాతవార్త

ఈనెల 14లోగా ఓటర్ల జాబితాకు సంభందించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని తహశీల్దార్ బాలమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెటరు కార్యాలయంలో తహశీల్దార్ మండలంలోని బిఎల్ఓ, బిఎల్‌పిలతో తహశీల్దార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మండలంలో సర్-2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై వలు సూచనలు ఇచ్చారు. సర్-2026 ప్రక్రియలో భాగంగా బూత్‌లెవ్ మ్యాపింగ్, ఇంకా పూర్తి కాబ్సి ఉన్న ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియపై సిన్నతంగా దర్పించారు. ఈ సందర్భంగా అధికారులు అవసరమైన సూచనలు అందించగా, బిఎల్ఓలు, ఏజెంట్లు తమ సందేహాలు, సూచనలను వెల్లడించారు. వాటిపై చర్చించి తగిన మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 14తో గడువు ముగియనున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో మిగిలి ఉన్న డిజిటలైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రతి బిఎల్ఓ, సూపర్‌వైజర్ సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా సర్-2026 ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మండలంలో 39పోలింగ్ కేంద్రాల్లో 31,261 మంది ఓటర్లు ఉండగా ఇప్పటికే 27,255 మంది ఓటర్లను డిజిటలైజేషన్ చేయడం జరిగిందని, మిగిలిన వారిని గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా భాధ్యతాయుతంగా పనిచేయాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భాష, బిఎల్ఓలు, బిఎల్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- తహశీల్దార్ ఉషారాణి

తహశీల్దార్ ఉషారాణి

పెద్దదుడుగూరు, జూలై 10 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దదుడుగూరు మండలంలో ఈ నెల 11, 12తేదీలు శనివారం, ఆదివారం నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పెద్దదుడుగూ